# అమెరికాలో పెరుగుతున్న దారుణాలు తీసుకోవలసిన జాగ్రత్తలు





ఇటీవల కాన్సాస్ నగరంలో జరిగిన కాల్పుల సంఘటన ఎంతో దురదృష్టకరం. ఈ దుర్ఘటనలో ప్రాణాలను కోల్పోయిన శ్రీనివాస్ కూచిభొట్ల కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాం. ఇదే సంఘటనలో గాయపడిన అలోక్ రెడ్డి త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నాం. తన ప్రాణాలు సైతం పణంగా పెట్టి ఎంతో సాహసోపేతంగా అలోక్‌రెడ్డి ప్రాణాన్ని కాపాడిన ఇయాన్ గ్రిల్లాట్‌కు మా హృదయపూర్వక ధన్యవాదాలు.

ఇటీవల కాలంలో భారతీయ అమెరికన్లపై ఇలాంటి దాడులు జరగడం పెరుగుతున్నది. అమెరికా నేరచరిత్రను విశ్లేషిస్తే, దురదృష్టవశాత్తు ఇలాంటి దాడులు ఇటీవల కాలంలో కనీసం 15 వరకు సంభవించాయి. ఉదాహరణకు- జూన్ 2016 లో, ఓర్లాండో పల్స్ నైట్ క్లబ్ షూటింగ్‌లో 50 మంది మరణించడం మరో 53 మంది తీవ్రంగా గాయపడడం విచారకరం. డిసెంబర్ 2012 లో శాండీహుక్ ఎలిమెంటరీ స్కూల్, కనెక్టికట్‌లో ఓ ఆగంతకుడు జరిపిన కాల్పుల్లో 20 మంది పిల్లలతో సహా మొత్తం 26 మంది చనిపోవడం అత్యంత భాధాకరం. చాలా సందర్భాల్లో మన అనేకమంది భారత అమెరికన్లు అర్ధరాత్రి వేళలో పెట్రోల్ బంకుల్లో పనిచేస్తుండగా దుండగులు జరిపిన కాల్పుల్లో తమ ప్రాణాలు కోల్పోయారు. ఇటువంటి దారుణ మారణకాండ తరచుగా జరగడానికి బహిరంగ మార్కెట్లో సులభంగా లభ్యమయ్యే తుపాకులు ప్రధాన కారణం. ఎటువంటి వ్యక్తిగత విచారణ లేకుండానే ఎవరైనా డబ్బులిచ్చి ఎప్పుడైనా ఏ తుపాకినైనా సులభంగా కొనుక్కోవడం, కొన్ని బలహీన క్షణాల్లో ఆ తుపాకిని యథేచ్ఛగా వాడడం ఈ ప్రమాదాలకు కారణభూతం అవుతుంది.

ఇండియన్ అమెరికన్ ఫ్రెండ్‌షిప్ కౌన్సిల్ జాతీయ సంస్థ తరపున, అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు ముఖ్యంగా ఇటీవల యూఎస్ కాంగ్రెస్‌కు ఎన్నికైన మన భారత సంతతికి చెందిన- శ్రీమతి కమలహారిస్, శ్రీమతి ప్రమీల జయపాల్, శ్రీ రాజా కృష్ణమూర్తి, శ్రీ రో ఖన్నా, డాక్టర్॥ అమీ బెరాలకు ఈ దాడులను తీవ్రంగా పరిగణించి ముమ్ముందు జరగకుండా కఠిన చట్టాలను అమలు చేయవలసిందిగా ప్రత్యేక లేఖలు వ్రాశాం. అంతేగాక, గన్ లైసెన్సింగ్ విధానాన్ని పునఃసమీక్షించి తగిన మార్పులు, ఆయుధాలు క్షుణ్ణంగా నేపథ్య తనిఖీలు తర్వాత మాత్రమే తుపాకుల కొనుగోలుకు అనుమతించే విధంగా చట్టాన్ని సవరించాలి. జాతి వివక్ష దాడులు పెరుగుతున్న కారణంగా జాతీయస్థాయిలో "జాతి వివక్ష పరిశీలన-నిరోధక" కమిషన్‌ను ఏర్పాటు చేసి వచ్చిన ఫిర్యాదులన్నిటిని క్షుణ్ణంగా పరిశీలించి ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై తక్షణమే కఠిన శిక్షలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశాం. ఇలాంటి ఘటనలను నిశితంగా పరిశీలిస్తే భారతీయులంటే స్థానిక అమెరికన్లలో కరుడు గట్టిన జాతి విద్వేష వివక్ష ఒక ప్రధాన కారణమని కూడా తెలుస్తుంది.

భారత అమెరికన్ల మీద ద్వేషం, కోపం, నిరాశలతో కొద్ది మంది జాత్యహంకార విద్వేషాన్ని పెంచుకున్నప్పటికీ, అమెరికన్ సొసైటీలో చాలా మంచి కూడా ఉంది. ఇదే అమెరికన్ వ్యవస్థ వివిధ రంగాల్లో లక్షలాది మంది ప్రవాస భారతీయులకు ఉపాధి, ఉన్నత అవకాశాలు కల్పించడం, ముఖ్యంగా కార్పొరేట్ రంగంలో- సత్య నాదెళ్ల (మైక్రోసాఫ్ట్), సుందర్ పిచాయి (గూగుల్), ఇంద్రా నూయి (పెప్సి) మొదలైన పలు భారతీయ అమెరికన్లకు చాలా ఉన్నత స్థానాలను కల్పించింది. ఒక అమెరికన్ కరుడు గట్టిన

కోపంతో కూచిభొట్ల ప్రాణాలను తీస్తే, పక్కనే ఉన్న మరో స్థానిక అమెరికన్ తన ప్రాణాలకు తెగించి అలోక్ రెడ్డి ప్రాణాలను కాపాడాటమే అమెరికన్ల మంచితనానికి ముఖ్య ఉదాహరణగా చెప్పుకోవచ్చు.

నా అభిప్రాయంలో అమెరికాలో నివసిస్తున్న భారతీయులు కొన్ని నిర్దిష్ట మార్గదర్శకాలను అనుసరిస్తే అమెరికా వంటి గొప్ప దేశంలో ఒక ప్రశాంతమైన జీవితం సాగించవచ్చు.



వ్యాస రచయిత

**డాక్టర్॥ ప్రసాద్ తోటకూర**

'ఇండియన్ అమెరికన్ ఫ్రెండ్‌షిప్ కౌన్సిల్' జాతీయ సంఘానికి అధ్యక్షులు

తానా మాజీ అధ్యక్షులు

డల్లాస్, టెక్సాస్‌లో గత మూడు దశాబ్దాలుగా స్థిర నివాసం

### అమెరికాలో నివసిస్తున్న భారతీయులు తీసుకోవలసిన జాగ్రత్తలు

**ఇరుగు పొరుగు వారితో పరిచయం :**

కనీసం మీ ఇంటి చుట్టుపక్కల నివసిస్తున్న వారి పేర్లు, వివరాలు తెలుసుకోండి. అంతేగాక వారిని మీరు జరుపుకొనే కొన్ని భారతీయ సంప్రదాయ వేడుకలకు ఆహ్వానించి మన సంస్కృతితో అనుబంధం ఏర్పాటు చేయండి.

మీరు వీకెండ్ పార్టీలు, విందులు, వినోదాలు చేసుకుంటున్నప్పుడు రణగుని ధ్వనులు, లౌడ్ మ్యూజిక్ పాటలతో మీ ఇరుగు పొరుగు వారికి అసౌకర్యం కలిగించకండి.

తెల్లవారకముందే శబ్దంతో మీ గార్డెన్, లాన్ మొయింగ్ పరికరాలతో ఇతరుల నిద్రకు భంగం కలిగించకండి. మీ కార్లు లేదా మీ అతిధుల కార్లను మీ ఇరుగు పొరుగు వాళ్ళ ఇంటి రాకపోకలకు ఇబ్బంది కలగకుండా కార్ పార్కింగ్ చేయండి.

**అమెరికా జాతీయ జెండాను ఎల్లప్పుడు గౌరవించడం:**

ఎప్పుడూ భారతదేశపు జెండాను ఒంటరిగా ఎగరవేయకండి. దాని ప్రక్కనే అమెరికన్ జాతీయ జెండాను కూడా ఎగరవేయండి. ఇరు దేశాల జెండాలను ఎగరవేసేటప్పుడు, జాతీయ గీతాలను ఆలాపించేటప్పుడు నిర్దిష్టమైన నియమావళిని పాటించండి. ఎల్లప్పుడూ అమెరికా రాజ్యాంగానికి, చట్టాలకు కట్టుబడండి.

**దుస్తులను ధరించే విధానం:**

మనం ధరించే దుస్తులు బహిరంగ ప్రదేశాల్లో ఇతరులకు వింతగా, ఇబ్బంది కలిగించే విధంగా ఉండనివ్వకండి.

**ఇతరుల శాంతికి భంగం కలిగించకండి :**

కొన్ని సందర్భాలలో ప్రముఖ రాజకీయ నాయకులు, సినిమా నటీనటులు వచ్చినప్పుడు అత్యుత్సాహంతో కేరింతలు, నినాదాలు, బ్యానర్లు, ర్యాలీలుతో వందల కొద్దీ సమూహంగా జేరి వారు బస చేస్తున్న హోటళ్ళలోనూ, సినిమా హాళ్ళలోనూ, ప్రధాన బహిరంగ వేదికల వద్ద నినాదాలతో హోరెత్తించడం తగని చర్య. ఇలాంటి కొన్ని సందర్భాలలో పోలీసులు వచ్చి అందరిని చెల్లాచెదురు చేసిన సంగతులు మన గౌరవ ప్రతిష్టను దెబ్బ తీశాయి.

**భారత దేశం నుంచి వచ్చే సందర్శకులు :**

తమ కుటుంబ సభ్యులను చూడటానికి వచ్చే తల్లిదండ్రులకు, అతిధులకు ముందుగానే అమెరికా సంస్కృతీ సంప్రదాయాల పట్ల ఒక రకమైన అవగాహన కల్పించడం విధిగా చేయవలసిన పని.

ఉదాహరణకు : అమెరికన్ల వైపు ముఖ్యంగా వారు స్విమ్ దుస్తుల్లో ఉన్నప్పుడు, తదేకంగా వారి వైపు చూడటం గాని, వారిపై అపహాస్యంగా నవ్వడంగాని, పరాయి భాషలో మాట్లాడటం గాని తగని పని.

అలవాటు ప్రకారం పిల్లలు ముద్దుగా ఉన్నారు కదా అని అమెరికన్ చిన్న పిల్లలను పట్టుకోవడం, ముద్దాడటం, మన తినుబండారాలు పెట్టడం కూడని చర్య. భారతదేశం నుండి వచ్చిన తల్లిదండ్రులు / అతిథులను మన చుట్టూ ఉన్న పరిసరాలకు అలవాటు పడే వరకు ఒంటరిగా వదలకండి.

**గుర్తింపు కార్డు:**

ఎల్లప్పుడూ మీ చట్టపరమైన పాస్ పోర్ట్ లేదా ఐడి కాపీలను మరియు సెల్ ఫోన్ను అందుబాటులో మీ దగ్గరే ఉంచుకోండి.

ఎల్లప్పుడూ పోలీసు, భద్రతాధికారుల సూచనలను అనుసరించండి.

**వికలాంగ సంబంధిత :**

0 వికలాంగులకు కేటాయించిన స్థానాలను వారికే వదిలేయండి.

0 కొన్ని నిముషాలకైనా వారి పార్కింగ్ స్థానాలను ఉపయోగించకండి.

0 వాహనాలను నడిపేటప్పుడు పాదచారులకు ఎప్పుడు దారి ఇవ్వండి.

0 పాఠశాల దగ్గర వేగ పరిమితులను అనుసరించండి. అడ్డదిడ్డంగా రోడ్లను దాట రాదు.

**సామాజిక ప్రవర్తన:**

0 ఎల్లప్పుడూ వాస్తవాలను మాత్రమే చెప్పండి.

0 సంబంధిత అధికారులతో వ్యవహరించేటప్పుడు వారికి చాలా గౌరవ మర్యాదలు ఇవ్వండి. న్యాయం మీ పక్షాన ఉన్నప్పటికీ మీరు చెప్పే విషయం సరైనది అయినప్పటికీ అవతల వారితో ఎటువంటి వాదనకు, ఘర్షణకు దిగకండి.

0 ముఖ్యంగా విమానాశ్రయాలు, రెస్టారెంట్లు, బార్లు, పార్కులు తదితర ప్రాంతాల్లో ఎప్పుడూ జోక్స్, తమాషాలు చేయకండి. బహిరంగ ప్రదేశాల్లో మందు త్రాగడం, గట్టిగా అరవడం, మాట్లాడటం చేయడం చట్ట విరుద్ధం.

0 మనకున్న మత/ఆధ్యాత్మిక స్వేచ్ఛను సద్వినియోగ పరచుకుంటూనే ఇతరుల మనోభిప్రాయాలకు విఘాతం కలగకుండా చూడండి.

0 అర్థరాత్రుల వరకు బార్లు, రెస్టారెంట్లు మరియు పబ్బులలో ఉండడం నివారించండి.

**సాంఘిక ప్రసార మాధ్యమం**

0 సాంఘిక ప్రసార మాధ్యమాలలో– వాట్సాప్, ఫేస్‌బుక్ ,

(36వ పేజీ చూడండి)

(అమెరికాలో పెరుగుతున్న దారుణాలు–15వ పేజీ తరువాయి)

ట్విట్టర్‌లలో ఈమెయిల్స్, మెసేజెస్ ద్వారా పుకార్లను సరదాకు అయినా వ్యాప్తి చేయరాదు. అశ్లీల వెబ్‌సైట్లలో చాట్ చేయరాదు. అలా చేసిన వారిని రహస్యంగా అధికారులు పట్టుకొని వెంటనే దేశం నుండి బహిష్కరించిన సంఘటనలు ఎన్నో వున్నాయి.

**చట్టపరమైన హక్కులు :**

మీ ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లుతున్నదని భావించినప్పుడు చట్టాలను ఆశ్రయించండి. మిమ్మల్ని మీరు రక్షించుకొనే పరిస్థితిలో లేకపోతే వాటిని ఎదుర్కొనేందుకు ఎటువంటి వాదనకు, ఘర్షణలకు, సాహసాలకు పోకండి. మీ దగ్గరున్న నగదు, విలువైన వస్తువుల కన్నా ఎల్లప్పుడూ మీ ప్రాణం అత్యంత విలువైనదని భావించండి.

**చట్ట వ్యతిరేకపు ప్రవర్తన:**

వివిధ రంగాలలో వైద్య, ఆరోగ్య, న్యాయ, ఆర్థిక, ఐటి రంగాలలో ఉన్న ప్రముఖులు కొంతమంది దురాశకు పోయి చట్ట వ్యతిరేక పానములకు పాల్పడి, ఆర్థిక నేరాల్లో ఇరుక్కొని జైళ్లలో మగ్గుతున్న వారు ఎందరో ఉన్నారు.

అమెరికాలో అక్రమంగా నివసించే వారికి ఎటువంటి ఆశ్రయం ఇవ్వడం కానీ, ఉద్యోగంలో పెట్టడం కానీ చేయకూడదు. ఇలాంటి ఘటనలకు దేశం నుంచి వెనువెంటనే వారిని బయటకు పంపుతారు/బహిష్కరిస్తారు.

**వ్యక్తిగత భద్రత :**

ఎల్లప్పుడూ ఇంటి తలుపులు వేసుకొని ఉండండి. ఎవరైనా తెలియనివారు, క్రొత్త వారు వచ్చినప్పుడు తలుపు తీయకండి.

అతి తక్కువ సమయానికి ఇంటి నుండి బయటకు వెళ్ళవలసివచ్చినప్పుడు ఇంటికి సంబంధించిన భద్రత అలారంను ఆన్ చేయాలి. పార్టీలకు, శుభ కార్యాలకు వెళ్ళినప్పుడు మనకు బంగారం బాగా ధరించడం అలవాటు. ఇది మన భద్రతకు చాలా ముప్పు. అమెరికాలో ప్రస్తుతం కొనసాగుతున్న ఎన్నో వేలాది దొంగతనాలు జరగడానికి ఇదొక కారణం. కాబట్టి, మన విలువైన వస్తువులను, బంగారు నగలను బ్యాంకు లాకర్‌లలో సంరక్షించుకోవాలి.

ఇంటి బయటకు కానీ, లోపలకు కాని వచ్చేటప్పుడు మన పరిసర ప్రాంతాలను జాగ్రత్తగా గమనిస్తూ ఉండండి.

**పిల్లల సంరక్షణ :**

ఎప్పటికి కూడా మన కోపాన్ని, విసుగును, నిరాశను మన పిల్లలమీద చూపించకండి. పిల్లలను ఏనాడూ కొట్టడం లాంటివి చేయకండి. పిల్లలను ఒంటరిగా ఏనాడూ ఇంట్లో వదలరాదు. అలాగే బయటకు వెళ్ళినప్పుడు మన వాహనాలలో కొన్ని నిముషాలకైనా సరే, వాళ్ళని ఒంటరిగా వదిలేయకండి. పిల్లలపై దురుసుగా ప్రవర్తిస్తే, పిల్లల రక్షిత సేవా సంస్థ (చైల్డ్ ప్రొటెక్టివ్ సర్వీసెస్) వారు పిల్లలను తీసుకొని వెళ్లిపోతారు. మనలను కూడా బాగా శిక్షిస్తారు.

**పౌరులుగా మన బాధ్యత :**

మనం అమెరికా దేశంలోనే స్థిరపడటానికి నిర్ణయం తీసుకున్నాం కాబట్టి, ఈ దేశపు జనజీవన స్రవంతిలో మనం కలిసిపోవాలి. మన దేశపు సంప్రదాయ విలువలను కాపాడుతూ, వాటిని పాటిస్తూనే, ఇక్కడి సమాజంలో ఇమడగలగాలి. స్థానిక అధికారులు, రాజకీయ నాయకులతో పరిచయం, సంబంధం కలిగి ఉండండి.

అలాగే మనం కొంత సమయాన్ని స్వచ్ఛందంగా సామాజిక సేవ కోసం కేటాయించగలగాలి. ఉదాహరణకు వివిధ పాఠశాలలో, గ్రంథాలయాల్లో, ఆసుపత్రుల్లో, ప్రభుత్వ కార్యకలాపాలలో పాలుపంచుకోవడానికి స్వచ్ఛందంగా కృషి చేయాలి. ★

# Attacks on NRIs in USA - Precautions to be taken

Dallas, TX: *We express our deepest condolences and sympathy to Mr. Srinivas Kuchibotla Family for this great loss in Kansas City Shooting recently. We wish a speedy recovery to Mr. Alok Reddy who was injured at same incident. Our heartfelt thanks and special appreciation goes to the Hero Mr. Ian Grillot, who saved Alok's life.*

*There is a lot of discussion going on about these frequent attacks on Indian Americans. On analyzing the recent criminal history of USA, unfortunately there are at least 15 mass shootings occurred in the last couple of years. For example, in June 2016, Pulse Night Club shooting in Orlando, Florida killed 50 people and injured 53. In December 2012, at Sandy Hook Elementary School, Connecticut incident took the lives of 20 children and 6 adults. Several Indian Americans lost their lives while working at Gas stations during night shifts across the USA. The main reason for all these massacre's is abundant availability of weaponry in open markets, buying guns became so cheap and easy.*

*On behalf of the Indian American Friendship Council, we wrote letters to the US Policymakers to review the current gun licensing policy and come up with a law that allows to access guns only after thorough background checks. We also noticed several racial profiling incidents have been happening very frequently. Hence, we requested US politicians to discuss this issue in US Congress and Senate and create an "Anti-Racial Profiling Commission" as a separate entity. This commission's job should be to review all racial profiling complaints and take necessary legal action immediately to deter others not to repeat the same.*

*Even though there is some built in hatred, anger, frustration on Indian Americans by few ill-informed, prejudices, there is so much positiveness in American Society. The same American Society gave so much prominent to several Indian Americans including Satya Nadella (Microsoft), Sundar Pichai*

*(Google), Indra Nooyi (PepsiCo) etc.,in corporate sectors. The Prime example is Ian's courageous effort to save another Indian American life.*

*In my opinion as Indian Americans, we need to follow certain guidelines to lead a peaceful life in this great oldest democratic country on this earth, America.*

**Do's & Don'ts in America:**

**Know your neighbors:**

*At least their names, invite them to some Indian community events to show our rich cultural heritage.*

*Do not cause any inconvenience by playing loud music in and around your home.*

*Do not irritate them by mowing lawns too early in the morning.*

*Car Parking should not block your neighbor's entrances.*

**Respect American Flag:**

*Never raise only Indian flag without having American Flag next to it.*

*Follow flag etiquette and be patriotic.*

*Always abide by the rules and regulations and follow the Constitution of the country.*

*Respect laws of the land.*

**Dress code :** *Follow appropriate dress code especially in public places.*

**Do not irritate others:** *There are several incidents where organizers were kicked out of the hotels, public places when too much noise and inconvenience was caused to other guests. Example: mass gatherings, shouting slogans, displaying banners, organizing rallies when receiving Indian politicians, movie celebrities in airports, movie theaters, on roads etc.,*

**Awareness of Cultural differences:** *Educate your visiting parents or guests from India about US culture and traditions in advance before they arrive. For example...*

*Do not stare or finger point Americans especially when they are in swim suits and are engaged in private moments.*

*Do not converse in a different language in front of them.*

*Do not make fun or laugh at them.*

*Do not touch, hug, kiss or offer any food items to American kids.*

*Do not leave parents / guests from India alone till they become familiar with their surroundings.*

**ID Proof**: *Always keep copies of your legal status ID and cell phone handy even while walking in your own neighborhood. Always heed to police officers' instructions.*

**Disabled:**

*Always respect the spaces/seats reserved for Disabled*

*Do not use their parking spots even for few minutes.*

*Always yield to pedestrians while driving cars*

*Follow school zone speed limits*

*Do not do Zebra crossing.*

**Social Behavior:**

*Always state facts*

*Be respectful and professional in dealing with US Authorities.*

*Never get into arguments even though you are absolutely right.*

*Never joke around in work places, public areas like US Airports, restaurants, bars, parks etc.,*

*Public drinking or loitering is unlawful.*

*Use your religious/spiritual freedom wisely without bothering others.*

*Avoid being out in bars, restaurants and pubs on late nights.*

**Social Media:**

*Don't spread rumors or poke fun through social network like - WhatsApp, Facebook, twitter, emails, messages etc.,*

*Do not chat in porn websites. There were several instances where people got caught and were deported immediately by undercover police officers.*

**Legal Rights:**

*Always go through legal system if you feel something is detrimental to your fundamental rights.*

*If you are in a situation where you cannot protect yourself, do not resist, argue or fight.*

*Always think your life is more precious than your material possession.*

**Unlawful Behavior:**

*Professionals from several fields like medical, financial, pharmaceutical, IT, legal are getting too greedy and involving in financial crimes and currently, there are several Indian Americans are in jails.*

*Don't hire illegals as it is a major crime and you will be deported immediately.*

**Personal Safety:**

*Display of gold jewelry in public events is a serious threat to safety.*

*Several thousands of burglaries are transpiring all over the USA.*

*Always keep your valuables in safe deposit boxes at your banks.*

**Towards Children:**

*Never show your anger, frustration on your kids.*

*Do not slap or yell at children.*

*Do not leave your kids alone in homes or in cars while you are shopping.*

*The "Child Protective Services" department will get involved and take away your kids, and you will be punished to the maximum extent of the law.*

**Civic Responsibility:**

*As we decided to live, earn our bread and butter in this great country, we need to be integral part of the society.*

*Though we can keep your national and cultural identity intact, shouldn't lead our lives as an isolated community.*

*We need to know our elected officials and be prepared to volunteer at schools, hospitals, parks, city government activities etc.,*

*Residing in Dallas, Texas, USA for more than thirty years*

**-Dr. Prasad Thotakura**

*President, Indian American Friendship Council (IAFC),*

*a National, Non-profit Organization*

*Past President – TANA*

*Residing in Dallas, Texas, USA for more than thirty years*